# లో వెలుగు



## ఇది వాడ్రేవు వీరలక్ష్మి దేవి కథ



'వసుంధర రావ్'

నా చేతిలో ఉన్న స్లిప్ మీది పేరు అది. చూడగానే ఒక్క క్షణం ఒంట్లోంచి ఆవిరి పైకి ఉబికినట్టనిపించింది. ఒక్క క్షణమే. తిరిగి మామూలుగా నా సీట్లో 'కూల్'గా నేను. అది నా శిక్షణలోని ఒక భాగం.

లోపలికి పంపమని ఆదేశించాను. లేత రంగు షర్ట్ వేసుకుని, కళ్లజోడుతో, నున్నగా దువ్విన తలతో ఆ కుర్రవాడు లోపలికి వచ్చి, తడబాటు లేకుండా నాకు నమస్కారంచేసి, కుదురుగా కూర్చున్నాడు, కూర్చోమని నేను సంజ్ఞ చేశాక.

ఈ గదిలో ప్రవేశించి తడబాటు పడకుండా నమస్కారం చెయ్యని వారు అరుదు. అది ఈ ఛాంబర్ హోదాకి, దాని కంటె ఎక్కువగా నా ముఖంలో కనిపిస్తున్న మరొక దానికి దేనికో గుర్తు అయి ఉండవచ్చు.

కానీ ఈ కుర్రవాడు తొణకలేదు.

"చెప్పండి" అన్నాను.

"మేడమ్! నేను మిమ్మల్ని అడ్మైర్ చేస్తున్నాను." అన్నాడు వెంటనే.

నేనే ఒక్క క్షణం తొణికాను. తమాయించుకున్నాను. ఈ విషయం నా నోటితో నేను చెప్పినా అతను నమ్మడు. అటువంటి ముఖభావాన్ని నా జీవితం ఇన్నేళ్లలో నాకు అలవరచింది. అది నాకు ఎంతో గౌరవప్రదం అయింధి కూడా.

బట్. . . . ఇన్నేళ్ల జీవితంలో ఈ మాట వినడం కూడా ఇదే మొదటిసారి. ఇలా వినలేక పోవడానికి కారణం కూడా నా మొహమే. కొంచెం కూడా అందమైనది కాదు. మరి.

అతను. నా మౌన గాంభీర్యానికి కించిత్తు కూడా జంకలేదు. "ఈ రోజు కాదు మేడమ్. నా చిన్నప్పటి నుంచీ నేను మిమ్మల్ని ఆరాధిస్తూనే ఉన్నాను. మా నాన్నగారు మీ గురించి ఎప్పుడూ చెప్పేవారు. పట్టుదల, దీక్ష, రేజర్ షార్ప్ బ్రెయిన్ - మా నాన్నగారు మీ నాన్నగారి దగ్గర చదువుకున్నారు. మా నాన్న గారూ హైస్కూల్ టీచరే. మీరే నా గురువు. దీక్షతోనే ఈ ఇంటర్వ్యూ పూర్తి చేశాను."

ఈ చాకులాంటి యువకుడు - రేపు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయితే ఏ జిల్లాకో కలెక్టరుగా వెళ్లవలసిన వాడు . . నేను . . ఆదర్శం - ! నన్ను . . ఎడ్మిరేషన్.

ఒక్క క్షణంలో ఎంత పొరబడ్డాను - ?

"ఓ.కె. నిన్ను అభినందిస్తున్నాను. బట్ . . నాకెవరూ ఆదర్శం లేరు ఆ రోజుల్లో. ఎనీవా . . నన్ను దాటి వెళ్లాలి నువ్వు. మళ్లీ కలుద్దాం. " అన్నాను.

అతను - మాటల్లో చెప్పలేని ఒక భావం కళ్లనిండా నిండగా లేచి, తిరిగి నమస్కరించి, వెళ్లిపోవడం గుర్తుంది నాకు.

తెల్లవారింది మొదలు గొన్ని వందల మందిని కలుస్తాను. ఎవరని గుర్తు - ?

కానీ . . . ఆ . . పేరు - ?!!

ఈ పెద్ద భవనం. ఇందులో నేను. నౌకర్లు, ఘూర్కా. . . అలమరల నిండా ఎందరో సాహితీవేత్తలు, కవులు, శాస్త్రజ్ఞులు. తత్వవేత్తలు. బీరువా నిండా ఎందరో సంగీత విద్వాంసులు.

ఈ భవనం గవర్నమెంటువారిది. ఇందులో నేను.

ఆరు బయట శ్రద్ధగా పెంచిన లాన్ల మధ్య తిరుగుతూ ఉంటే ఈ ఉదయపు. . . ఆ. పేరు. . .

ఈ తోటలో లతలు కూడా బలంగా పూసిన పూలతో ధృఢంగా ఉంటాయి. చలిగానే ఉంది. సన్నటి మంచుకూడా వెన్నెల వెలుగుతో కలిసే ఉంది.

నాకు చలి వెయ్యడం లేదు. ఈ చల్లదనం నాకు చాలా హాయిగా ఉంది. ఆకాశంలోకి చూసాను. నక్షత్రాలు చలికి వణకడమూలేదు

## బాల – జీవులు

స్నానం వల్ల దేహం శుభ్రం కావడమే కాకుండా మనసుకు ఉల్లాసాన్ని కలుగ చేస్తుంది. దాంతోపాటు వీర్య వృద్ధి, ఆయుర్వృద్ధి, బలం కలుగుతుంది. చన్నీళ్ళస్నానం ఉదయం చేస్తేనే మంచిది. భోజనం వల్ల స్నానం చేయడం వల్ల భోజనం సరిగ్గా జీర్ణం కాదు వర్షం రోజుల్లో రాత్రివేళ అభ్యంగన స్నానం చేయకూడదు. అజీర్ణం, మూర్ఛ నీళ్ళ విరేచనాలు, వాత రోగాలు, జ్వరం ఉన్నవారు అభ్యంగనం, శిర స్నానం చేయడం మంచిది కాదు.

— పి.కృష్ణాది శేషు

- మిణుకు మిణుకు మనడమూలేదు. వెన్నెల వెలుగుతూ ఉన్నా, అది తమదైన మెరుపుతో చిత్రమైన కాంతులు ఈనుతూనే ఉన్నాయి.

. . .నా గుండెలోంచి ఒక పేరు. ఆ అబ్బాయిని మీరు అనకుండా 'నువ్వు' అని ఎందుకన్నాను - ? 'మీరు' అనడం ఇష్టంలేని చోట తెలుగులో మాట్లాడని నేను - ?!

వసుంధర రావు అన్నపేరు నాకు ఏకవచనంలో వినిపిస్తుందా? అంత దగ్గరైన పేరా? అది - !

నాకెవరూ ఆదర్శం లేరు - అన్నాను కదా!

అవును. 'అతను' నాకు ఉత్త ఆదర్శం కాదు. అసలు ఆదర్శమన్నమాటే కుదరదు. 'అతను' నాకేమీ కాడు. కానీ నాలోని ఈ ఊట లూరుతున్న జీవశక్తి, ఈ వుత్సాహం, ఈ మాధుర్యం, ఇవన్నీఎలా వచ్చేయి నాలోకి -?

ఎవరు ప్రేమించేరు నన్ను - ? ఇన్నేళ్ల ఈ జీవితంలో ఎవరినుంచి అయినా 'ప్రేమ' అన్నమాట వినగలిగేనా?

ఇందాకా ఆ కుర్రాడు 'ఎడ్మిరేషన్' అన్నాడు. ఎదురుగా కాకపోయినా, కొన్నివేల మంది అని ఉండవచ్చు ఆమాట నన్ను - ?

కానీ నా హృదయం ప్రేమకోసం ఎంత ఆరాటపడిందీ. దానికి నా భౌతికరూపం ఎంత నిర్దాక్షిణ్యంగా సహకరించనిదీ. . .

ఎస్. సమన్వయుపరచుకోగలిగేను - నేను దీక్ష, పట్టుదల, శిక్షణ ఇవి ఉత్తమాటలా? ఇవన్నీ నాలో భాగాలై, అవన్నీ ఏకమై, ! నేనై.

ఎలాగ జరిగిందది - ?

నా హృదయం రసజ్వలితంగా ఉండేది అప్పుడు. పూలు ఉల్లాస పరిచేవి. గాలి ఉత్సాహపరిచేది. సంగీతం సమ్మోహ పరిచేది. హృదయం ప్రేమ భావంతో పులకించిపోతూ ఉండేది. అందరిమీదా అకారణ స్నేహభావం కలిగేది, కానీ ఒంటరిగా ఈ సౌందర్యానుభూతిని నెమ్మదిగా లోపలికి ఇంకించుకోవాలనీ ఉండేది. ఎవరికైనా ఈ హృదయపు రసజ్వాలలో ప్రకాశింపజెయ్యాలనీ ఉండేది.

ఆడపిల్లని. అందమైన దాన్ని కాదని నాకు నెమ్మది నెమ్మదిగా స్పష్టమౌతూన్నా, పీడని భ్రమలు. ఆడపిల్ల అన్ని విలువలకూ కేంద్ర భౌతిక రూపమే అన్న సంగతి ఇంకా స్పష్టం కాని లేత వయసు.

అవును. అలాగే ఉన్నాను అప్పుడు - ఆరోజు కూడా. . .

సర్టిఫికెట్ల ఎటెస్టేషన కోసం ఆ మెట్లు ఎక్కుతున్నప్పుడూ, ఆ స్వింగ్ తలుపుముందు నిలబడి లోనికి రానిచ్చే పర్మిషన్ అడుగుతున్నప్పుడూ కూడా, పందొమ్మిదేళ్ల గ్రాడ్యుయేట్‌గా చిన్న ఉద్యోగంతోనే ఉన్నాను.

లోపలనించి 'కమిన్' అన్న స్వరం.

నెమ్మదిగా తలుపుతోసి లోపలికి అడుగు



పెట్టగానే నావెనకే వేగంగా చప్పుడు చేస్తూ మూసుకున్న స్వింగ్ డోర్‌కి కంగారు పడ్డాను.

నా కంగారు చూసి 'అతను' చిన్నగా నవ్వాడు.

అతను. . . ఆ ఆఫీసర్. . . నా సర్టిఫికేట్లు ఎటెస్ట్ చెయ్యావలసిన ఆ ఉన్నతోద్యోగి. . .ఇంత చిన్నవాడా? కంగారులోంచి ఆశ్చర్యంలోకి. నమస్కారం చెయ్యడంలో తత్తరపాటు.

"కూర్చోండి" అన్నాడు.

అతని టేబుల్‌కి ఇటువేపు ఉన్న కుర్చీలలోని ఒక కూర్చీలో కూర్చున్నాను. చేతుల్లో వణుకు. మాట పెగలి వచ్చేలా లేదు. సర్దుకునే ప్రయత్నం చేస్తున్నాను.

నా పరిస్థితి కొంత తెలిసినట్టుంది. "ముందు కొంచెం మంచి నీళ్లు తీసుకోండి". అని మూత తీసి నీళ్ల గ్లాసు ముందుకి జరిపాడు.

వద్దంటే బావుండదేమోనని, తీసుకోబోవడంలో వణికే చేతిలోంచి కొన్ని నీళ్లు కిందకి వలికాయి. ఫైల్స్‌మీద అక్కడున్న పేపర్లమీద పడ్డాయి.

కంగారుగా చేత్తో తుడవబోయాను. "అరరె. ఎందుకు. అలా ఉంచండి - ఫర్వాలేదు." అంటున్నా వినకుండా.

అతను గబుక్కున నా చెయ్యి పక్కకి తోసి బ్లాటింగ్ పేపర్ ఆ నీళ్లమీద వేసి వత్తేసాడు.

నేను ఇంకా కంగారు పడిపోయాను.

అతను నన్ను చూడలేదు. తడిసిన బ్లాటింగ్ పేపర్ తీసి డస్ట్ బిన్‌లో పడేస్తూ, తలెత్తి చూసేసరికి - కళ్లనీళ్లతో నేను.

నా హృదయం దుర్బలమో, రసవంతమో నాకే తెలీదు. ఏం జరిగిందీ తెలీని ఈ స్థితిలో భయంతో కళ్లనీళ్లు వచ్చేసాయి. ఎంత ఆపినా ఆగకుండా బుగ్గల మీదకి జారేయి.

అతను నెమ్మదిగా తన సీట్లోంచి లేచి నా కుర్చీవైపు వచ్చేడు. ఏ ఆలోచనా, సందేహమూ లేకుండా నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

హడలిపోయాను.

అతను అదేమీ గమనించకుండా "మీరెవరో నాకు తెలీదు కానీ - బొత్తిగా చిన్నపిల్లలా ఉన్నారు. ఏం బావుండలేదు ఇలాగ. కళ్లు తుడుచుకోండి"- అని కర్చీఫ్ ఇచ్చి, వెళ్లి తన సీట్లో కూర్చున్నాడు.

నేను గబగబా చేత్తోనే కళ్లు తుడిచేసుకున్నాను. నా దగ్గరున్న నోట్ బుక్‌లోంచి సర్టిఫికేట్లు తీసి, టైప్ చేసిన కాపీలతో కలిపి అతని ముందు ఉంచాను. అతను పెన్ కేప్ తెరుస్తూ వాటి వైపు చూడగానే నన్ను నేను సంబాళించుకోడానికి ప్రయత్నించాను.

ఒక్కొక్క సర్టిఫికేట్టూ చూస్తూ, సంతకాలు చేస్తుంటే అతని మొహామే చూస్తూ కూర్చున్నాను. చాలా తెలివిగా, తేటగా, శ్రద్ధగా ఒరిజనల్స్‌తో టేలీచేస్తూ "గుడ్. చాలా మంచి మార్కులు వచ్చేయే. ఎక్కడ చదివేరు - "

## అద్దంలో 'నువ్వు'

"సార్ జూపార్క్‌లో కొత్తగా ఒక కొండముచ్చుని పెట్టారంట. ఎక్కడసార్." జూ అధికారి వెంటపడ్డాడు వామనరావు.

"అలా ముందకెళ్తే అక్కడో పెద్ద అద్దం ఉంటుంది. అందులో చూడండి." కోపంగా అన్నాడు. చాలా మందికి జవాబులిచ్చి విసిగిపోయిన అధికారి.

అనడిగేడు.

చిన్నగా ఒక్కొక్క వివరమూ చెప్పేను.

"ఏం చేస్తారు తర్వాత - ?"

ఏమో? నేనేమీ ఆలోచించి పెట్టుకోలేదు కానీ నా ఆనందలోకాలలోకి ఒక ద్వారం తెరిచి ఉండడం తెలుసు నాకు. అవసరానికి ఒక చిన్న ఉద్యోగం చేస్తాను తప్ప ఇంక పరీక్షలు - చదువులు. ఇవి లాభంలేదు నాకు. చిన్నగా, అస్పష్టంగా చెప్పేను.

"అదేమిటి? ఇన్ని మార్కులతో - ఒక్క పరీక్ష రాస్తే మీరూ ఈ సీట్లో కూర్చోవచ్చునాలాగ. అంత తెలివైన వారని ఇవి చెప్తున్నాయి. అని చిన్న నవ్వు నవ్వేడు. ఆ నవ్వు ఎందుకో నాకు చిలిపిగా తోచింది.

"ఒక్క చిన్న గమ్మత్ చూపించనా" అన్నాడు. నా భయం, కంగారు, ఆశ్చర్యం తగ్గి కుతూహలంలోకి దిగాను.

అతనే స్టాంప్ వేసి సర్టిఫికెట్లు నా వైపు తోసాడు. తీసి చూసేను. ఆకు పచ్చని రంగులో 'వసుంధర రావ్' అన్న ఆపేరు - ఆరోజు.

నేను. . . మరి. . . 'వసుంధర'ను.

ఒక వింత అయిన థ్రిల్‌తో ఒక్కొక్క సర్టిఫికేట్‌లోనూ ఆసాంతకం చూస్తూ, పైన నాపేరు చూసుకుంటూ, అదొక అద్భుత విషయంగా భావిస్తూ. . .


ఇంతలో ఎవరో విజిటర్ వచ్చాడు అతని కోసం.

సెలవు తీసుకుని, కృతజ్ఞతలు చెప్పి వచ్చేసాను.

అద్దంలో నా మొహం మాయమయింది. కనకాంబరాలు పెట్టుకునేదాన్ని. ఓణీలు దాచేసి, లేతరంగు చీరలు ధరించేదాన్ని. ఎంత ఓర్పుగా నేర్చుకున్నాను - ! చీర అందంగా అమరినట్టు కట్టుకోవడం - !


అతను తాకిన ఈ చెయ్యి గాజులతో గలగల లాడేది. కుడిచేతికి మారింది వాచి.

ఆ జేబురుమాలు ఆ టేబుల్ మీదే వది



మడిపడగ శ్రీకాంత్. కత్తిరింపు చిత్రం





మడిపడగ శ్రీకాంత్ కత్తిరింపు చిత్రం

లేసినందుకు ఎంతో చింతించేను. గుండెపట్టని ఉద్వేగం. సాయంత్రాలు సన్నటి నడక ఆ ఆఫీస్ వైపుగా లోపలికివెళ్లే కారణం ఏమీ లేక గుండె బరువుతో వెనక్కిరావడం. ఎన్నిరోజులు అలా ఉద్వేగ భరితంగా గడిపేను -

"గమ్మత్ చూపించనా?" అనే అతని కన్నుల్లో మెరుపు వెన్నెలలో కూచుంటే వచ్చి తాకేది. ఇద్దరి పేర్లలోని దగ్గరితనం మనసుని హత్తుకునేది.

"ఒక్క పరీక్షరాస్తే ఈ సీట్లో కూచుంటారు."

ఏం. పరీక్ష రాస్తే ఈ సీటు అది.? తన సీట్లోనా? తన పక్కనా?

ప్రణయభావం లాంటిదేదో మైకంలా కమ్మినట్టుండేది. గుండెలు గుబ గుబ లాడుతున్నంట్లుండేది.

ఏదో ఒక సాయంత్రం రోడ్‌మీద నడుస్తుండగా, ఆ వైపునించి ఎదురయ్యేవాడు. అప్రయత్నంగా రెండు చేతులూ జోడించేది తను. కళ్లతోటే నవ్వి, విష్ చేసినట్టుగా తలవూపి పక్కనున్న వాళ్లతో కబుర్లలో నడిచి వెళ్లిపోయేవాడు.

ఆనవ్వు, ఆ తల వూచిన ప్రశంస, నన్ను ఎన్ని రోజులో వెంటాడేవి - మళ్లీ తిరిగి కనించి మళ్లీ మరొక రీతిలో పలకరించే వరకూ.

అయిదారు నెలలు గడిచాయి. అయిదారు సార్లు కూడా కనిపించి ఉండడు అతను. ఆరోజు తర్వాత ఏనాడూ పల్కరించలేదు కూడా. కానీ నేను అణువణువునా రాగభరితమైన హృదయంతో నిలువెల్లా పూచి ఉన్నాను. అతని మాటలను కొన్ని లక్షల సార్లు స్మరించేను. అతని చూపులను కొన్ని కోట్ల సార్లు మననం చేసుకున్నాను.

నా ప్రపంచమంతా మత్తిల్లి, మూర్ఛపోయింది.

అప్పుడు జరిగిందది.

ఆ క్షణంలో షాక్ అయినా, అది నాకు బాధా కారణం కాదని - నాకు ఆరోజే ఎక్కడో తట్టింది.

ఆమె - పసిపాపతో - పక్కన అతను. నెమ్మదిగా నడుస్తూ. . .

రోడ్ క్రాస్ చేసి ఈ వైపుకి వచ్చి, అదే స్నేహభరితమైన చిరునవ్వుతో నన్ను చూపించి పరిచయంచేస్తూ -

నా మత్తిల్లిన ప్రపంచంలోకి పారిపోయాను. గగ్గోలు పెట్టి ఏడ్చాను.

మర్నాడు నా మొహం నాకు అద్దంలో ప్రత్యక్షమయింది. నా హృదయం కరిగి నీర

ుంది. విషం కాలేదు. ఆలోచించగా నాకు తోచిన సత్యం నన్ను నిలబెట్టింది.

అతని స్నేహ పరిమళపు చిరునవ్వులో ఏ రంగూ లేదు. ఆరంగులు నా భ్రాంతి. నేను సృష్టించుకున్నవి. ఆ రంగుల హరివిల్లు నా హృదయంలో విరిసినది.

హరివిల్లు, దుఃఖ వర్షం, జలదభీషణ గర్జ.

అద్దం చూసుకోవడం మానేసాను. పుస్తకాలలోనే ముఖం చూసుకునేదాన్ని. ప్రవాహం లాంటి ఈ హృదయపు ఆ వేగాన్ని మహోధృతమైన శక్తితో ఎటో మరల్చాలి.

ఏక దీక్ష. విశ్రమించదల్చుకోలేదు.

ఎన్ని ప్రశంసలు - ? ఎంత గౌరవం - ? ఎంత హోదా? అంత చిన్న వయసులో ఉన్నతోద్యోగి అయిన అతనిని ఏకవచనంలో ఎలా సంబోధించుకున్నాను - ?

ఆ వయసుకి అంత కంటె పెద్దస్థానంలోకి వెళ్లేను.

కర్తవ్యం భారంగా ఉన్న బరువుగా తోచేది కాదు. ఎంతో తృప్తిగా ఉండేది.

ఎంత ప్రేమ బలం నాలో - !

వాచీ కుడి చేతినే ఉండేఁ. గాజులు తీసేసినా ఎడమ చెయ్యి శూన్యంగా తోచేదికాదు. అఫిషియల్‌గా ఉండేది.

ఎంత మందిని ప్రేమించి, ఆదుకుని, రక్షణ కల్పించే వీలు నాకు ఈ స్థానంలోంచి. పెళ్లి వేవు ఆలోచించే తీరిక లేని పని.

ఇన్నాళ్లకి, ఇన్నేళ్లకి ఎప్పుడేనా అద్దంలోకి చూస్తుంటాను. చిన్న నవ్వు - నా నవ్వు నాకే మనోహరంగా కనిపిస్తుంది. ఈ రోజు అలాగే. ఎంత హాయిగా, ఆహ్లాదంగా ఉంది నా నవ్వు నాకే.

ఎన్ని ప్రశంసలు, ఎడ్మిరేషన్లు - !

ఇన్ని ఏళ్లలో ఎవ్వరూ నన్ను ప్రేమించలేదు. కానీ ఈ ఉదయం ఒక్కటి స్ఫురించింది.

ఎవరూ ప్రేమించలేదన్న చింత నా హృదయంలోంచి ఎలా పోయింది - ? ఇంత నిండుగా, ఇంత తృప్తిగా, ధైర్యంగా గుండె ఎలా మారింది - ?

ఇతరుల ప్రేమ ఎంత గొప్పదయినా నా అహాన్ని, తృప్తి పరిచి ఉండును. అంతే.

ఈ సాయంత్రం ఇంట్లో పొడుగాటి అద్దం ముందు నిల్చుంటే నా అంద వికారమైన ముఖంలో కళ్లలోనూ, బుగ్గలమీద, పెదాలపైన పరిమళంలా పాకిన నవ్వు - నాలోంచి, నాలేత యవ్వనంలో వికసించి, దీక్షగామారి, కర్తవ్యంగా ధృఢమై, నన్ను నిరంతరమూ వాడని పువ్వులా ఉంచిన నా ప్రేమ, నాలోని ప్రేమ.

యస్. వసుంధరా !

ఇదీ ప్రేమానుభవం అంటే.


మహావాది.

సైన్స్ ఫిక్షన్ కథ

వచ్చే సంచికలో




# మనలాంటి మనిషి

సన్నగా, పొడవుగా, యంగ్‌గా, యాక్టివ్‌గా – ఇంకా చదువుకుంటూన్న స్టూడెంట్లా అనిపిస్తా రాయన.

– ఆయన పేరు డాక్టర్ సుధాకర కృష్ణమూర్తి.

ఆయన మొహంలోకి చూస్తే విజ్ఞానం నింపుకున్న అర్ణవంలా అనిపిస్తాడు.

– ఆయన పేరు డాక్టర్ సుధాకర్ కృష్ణమూర్తి. సృష్టికి ప్రతిసృష్టి చేయగల ఆయన చేతి వేళ్ళను చూస్తే ఆనాటి (ఈనాటిది కాదు) విశ్వామిత్రుడు జ్ఞాపకం వస్తాడు.

– ఆయన పేరు డాక్టర్ సుధాకర కృష్ణమూర్తి.

చాలా వివరంగా, చక్కగా, చిన్న పిల్లాడికి చందమామ కథ చెప్తున్నంత ఓపికగా విషయ పరిజ్ఞానాన్ని బోధిస్తున్న ఆయన్ని చూస్తే ....

అవును ప్రశ్నలడక్కుండా ఉండ లేక పోయాను. అదే ఆయన గొప్పతనం –

ఆయన గొప్పాయనే డాక్టర్ సుధాకర కృష్ణమూర్తి.

ప్ర : డాక్టర్‌గారూ – మీకిష్టమైన సబ్జెక్టు గురించి.....

డా : నా సబ్జెక్ట్ ఆండ్రోలజీ –

గత ఐదు సంవత్సరాల్లోనే ఈ సబ్జక్టు వెలుగులోకి వచ్చింది. ఇండియలో అయితే ఇప్పుడిప్పుడే పరిచయం చేయబడుతుంది. మగవాళ్ళకి సంబంధించిన లైంగిక సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తుంది నా సబ్జెక్ట్.

ప్ర : ఈ సబ్జక్టు గొప్పదనమేమిటో కాస్త వివరంగా....

జ : ఆడవాళ్ళకి సంబంధించిన అన్ని సమస్యలకీ పరిష్కారం చూబించేద్ గైనకాలజీ – ఇది గత వంద సంవత్సరాలుగా బహుళ ప్రచారంలో ఉంది.

దురదృష్ట వశాత్తు మొగవారిలో సంతానోత్పత్తి గురించి విశ్లేషించిన శాస్త్రం ఇన్నాళ్ళు లేకపోయింది. ఇప్పుడే ఆండ్రోలజీ అనే ఈ సబ్జక్టు వెలుగులోకి వచ్చింది.

ఇంత వరకూ పురుషుల లైంగిక సమస్యల పట్ల వాటి పరిష్కారం పట్ల ఏమాత్రము అవగాహన లేని నకిలీ డాక్టర్లు ఎన్ని రకాలుగా జనాన్ని మోసం చేయగలరోఅంతా చేశారు.

ఆండ్రోలజీ నకిలీ డాక్టర్లపట్ల శాపంలా, లైంగిక సమస్యలున్న పురుషుల పట్ల వరంలా వెలుగులోకి వచ్చింది. భవిష్యత్తులో పురుషులకి గొప్పహామీ ఆండ్రోలజీ !

ప్ర : ఏ విధంగా ?

జ : ఇది పురుషుల లైంగిక వ్యవస్థకి సంబంధించిన అన్ని సమస్యలకీ పరిష్కారం చూపిస్తుంది. ఉదాహరణకి – నపుంసకత్వం, సంతానం లేకపోవడం, సుఖ వ్యాధులు, అంటు వ్యాధులు – పురుషుల అన్ని లైంగిక సమస్యలకీ ఆండ్రోలజీ పరిష్కారం సూచిస్తుంది.

ప్ర : వారు ఇటువంటి సమస్యలన్నిటికీ చికిత్స చేస్తామని పత్రికల్లో ప్రకటనలిస్తుంటారు. మరి వాళ్ళ సంగతి.